మళ్లీ జగనన్నే సీఎం కావాలి


శెట్టూరు: అయ్యగార్లపల్లిలో మా నమ్మకం నువ్వే జగనన్న కరపత్రాలు అందజేస్తున్న మంత్రి ఉషశ్రీచరణ్


గుమ్మఘట్ట: 75 వీరాపురంలో మానమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో పాల్గొన్న విప్ కాపు రామచంద్రారెడ్డి


బెళుగుప్ప: గంగవరంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహిస్తున్న రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ హరీష్‌యాదవ్

- జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో ప్రజల స్పందన

కళ్యాణదుర్గం/శెట్టూరు/కంబదూరు/కుందుర్పి/బ్రహ్మసముద్రం/ఉరవకొండ/బెళుగుప్ప: నేరుగా మా బ్యాంకు అకౌంట్లలోకి సంక్షేమ పథకాల డబ్బును అందిస్తున్న జగనన్నే మళ్లీ సీఎం కావాలంటూ ప్రజలు రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి కేవీ ఉషశ్రీచరణ్ ఎదుట అభిప్రాయాలను వెల్లడించారు. కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని కురాకుల తోటలో సోమవారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ గోపారం శ్రీనివాసులు, మున్సిపల్ వైస్ చైర్మన్ జయం ఫణి, మాజీ కన్వీనర్ తిరుమల వెంకటేశులు, సీనియర్ నాయకుడు నరేంద్రరెడ్డితో కలసి మంత్రి ఇంటింటికీ వెళ్లి గత టీడీపీ ప్రభుత్వంలో జరిగిన మేలు, ప్రస్తుతం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి మధ్య తేడాలను వివరించారు. అనంతరం నవరత్న పథకాల ద్వారా అందుతున్న సంక్షేమ పథకాల లబ్ధిపై అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్‌లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవడానికి సంపూర్ణ మద్దతు ఇవ్వాలని మంత్రి ప్రజలను కోరారు. అనంతరం వారి అనుమతితో ఇంటి తలుపులకు జగనన్నే మా నమ్మకం స్టిక్కర్లను అతికించారు. వారి సెల్‌ఫోన్‌కు స్టిక్కర్ వేసిన అనంతరం 82960 82960 నంబర్‌కు మిస్డ్ కాల్ ఇచ్చారు. ప్రతి ఒక్కరూ వైఎస్సార్‌సీపీని ఆదరించాలని మంత్రి కోరారు. అనంతరం అక్కడే తోటలో ఉల్లిగడ్డల సాగును మంత్రి పరిశీలించారు. ప్రస్తుతం ధరలు, పెట్టుబడులు, వైఎస్సార్‌సీపీ ద్వారా రైతులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. కార్యక్రమంలో కురాకుల తోట సచివాలయ కన్వీనర్లు మంజునాథ్, ఉమేష్‌రెడ్డి, కళావతి, స్థానిక నాయకులు కిరీటి యాదవ్, రాము, సుబ్బరాయుడు, వన్నూరుస్వామి, అర్చన, బిక్కిహరి తదితరులు పాల్గొన్నారు.

» శెట్టూరు మండలంలోని అయ్యగార్లపల్లిలో సచివాలయాల కన్వీనర్లు, గృహసారథులతో కలిసి మంత్రి ఉషశ్రీచరణ్ 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో 90 శాతం మంది ప్రజలు ప్రభుత్వానికి మద్దతు పలికారు. మంత్రి మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా విస్తృతంగా సంక్షేమం అందించిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆదరించాలని సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మంజునాథ, సచివాలయాల కన్వీనర్ తీన్మార్ తిమ్మరాజు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ శివన్న, మాజీ కన్వీనర్ సోమనాథ రెడ్డి, నాయకులు హరినాథరెడ్డి, బొమ్మజ్జి రమేష్, రామకృష్ణ, సర్పంచ్‌లు భారతి, గొర్ల గంగాధర, సచివాలయాల కన్వీనర్లు, గృహసారథులు, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

» కంబదూరు మండలంలోని రాంపురంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో రాష్ట్ర సృజనాత్మక, దృశ్య కళల అకాడమీ డైరెక్టర్ బాబురెడ్డి, జెడ్పీటీసీ గుద్దెళ్ల నాగరాజ , బీసీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి గోవిందు తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రంలోని కొత్త ఎస్సీ కాలనీలో నిర్వహించిన కార్యక్రమంలో సచివాలయాల మండల కన్వీనర్ సాకే గంగాధర్, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి నీలి శంకరప్ప, ఎంపీటీసీ మల్లేష్, సచివాలయ కన్వీనర్లు రామస్వామి, కిరణ్, నాయకులు విల్సన్, రాజు, లోకేష్, క్రాంతి, కార్పెంటర్ గంగాధర్, డీలర్ భాస్కర్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

» కుందుర్పి మండలంలోని జంబుగుంపల, అప్పిలేపల్లి గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచులు గంగాధర, హాశీనాబి తదితరుల ఆధ్వర్యంలో వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పాలాక్షి, మైనార్టీ సెల్ తాలూకా నాయకుడు అతావుల్లా జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ సభ్యుడు ఈరన్న, నాయకులు ఆర్.నాగప్ప, హనుమంతరాయుడు, వార్డు సభ్యులు నాగభూషణ, మరిస్వామి, సోము, వీసీ.బుడ్డప్ప గృహసారథులు, వలంటీర్లు, నాయకులు పాల్గొన్నారు.

» బ్రహ్మసముద్రం మండలంలోని పాలవెంకటాపురం, గొల్లలదొడ్డి, చెలిమేపల్లి తదితర గ్రామాల్లో 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డి, అయ్యన్న, లక్ష్మీప్రసాద్, నరసింహారెడ్డి, శివన్న, నాగభూషణ తదితరులు పాల్గొన్నారు.

» ఉరవకొండ పట్టణంలోని శాంతినగర్‌లో సచివాలయ కన్వీనర్ బళ్లారి ఆసీఫ్, గృహసారథులు పామిడి నిజాం, పామిడి హుసేన్, శిలార్ షబ్బీర్ తదితరులు జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ చందాచంద్రమ్మ, కో ఆప్షన్ సభ్యుడు పామిడి సలీం తదితరులు పాల్గొన్నారు. అలాగే మండల వ్యాప్తంగా అన్నీ సచివాలయాల పరిధిలో ఈ కార్యక్రమం కొనసాగుతోంది.

» బెళుగుప్ప మండలంలోని గంగవరం గ్రామ సచివాలయ పరిధిలో ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్దన్న, ఎంపీటీసీ ప్రసాద్, గ్రామ సచివాలయ కన్వీనర్లు రాము, రమేష్ తదితరులతో కలసి రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ హరీష్‌యాదవ్ జగనన్నే మాభవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఇంటి ముంగిటకే పథకాలు అందజేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి ప్రతి ఒక్కరూ అండగా ఉండాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు రుద్రానంద, రోజా, నాయకులు రామాంజినేయులు, గోపాల్, ఎర్రిస్వామి, చిన్న మస్తాన్‌వలీ, లక్ష్మీనారాయణ, జలీల్, సూర్యనారాయణ, రఘు, తదితరులు పాల్గొన్నారు.

జగన్‌తోనే రాష్ట్ర భవిష్యత్: ప్రభుత్వ విప్

గుమ్మఘట్ట/కణేకల్లు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తోనే రాష్ట్ర భవిష్యత్ సాధ్యమని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. గుమ్మఘట్ట మండలంలోని 75 వీరాపురం లో సోమవారం నిర్వహించిన జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో విప్ కాపు పాల్గొన్నారు. గృహసారథులు, వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లతో ఆయన కలసి ఇంటింటికెళ్లారు. ఈ నాలుగేళ్ల వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అందించిన సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. కుల, మతాలు, పార్టీలు, రాజకీయాలు ఏవీ చూడకుండా పైసా లంచం లేకుండా నేరుగా డీబీటీ, నాన్‌డీబీటీ ద్వారా రూ.2.84 లక్షల కోట్లు లబ్ధిదారుల ఖాతాలకు చేర్చిన ఘనత సీఎం జగన్ కు మాత్రమే సాధ్యమైందన్నారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు ఇన్ని పథకాలు ఎందుకివ్వలేదు..? మీ సంక్షేమం, మీ బిడ్డల భవిష్యత్తు ఎందుకు ఆలోచించలేదో గుర్తుచేసుకోవాలన్నారు. చంద్రబాబు పాలనంతా దోపిడీకి ప్రాధాన్యమిచ్చారన్నారు. జగన్ సీఎంగా ఉంటేనే సంక్షేమం సాధ్యమని ప్రజలంతా గట్టిగా నమ్ముతున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ భవాని, జెడ్పీటీసీ పీఎస్ మహేష్, గ్రీవెన్స్ విభాగం జిల్లా అధ్యక్షుడు గౌని కాంతారెడ్డి, పార్టీ మండల కన్వీనర్ బోయ మంజునాథ, సచివాలయాల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి బీటీపీ గోవిందు, వైస్ ఎంపీపీ కొత్తపల్లి రామకృష్ణారెడ్డి, క్లాస్–1 కాంట్రాక్టర్ కొత్తపల్లి సత్యనారాయణరెడ్డి, కురుబ సంఘం అధ్యక్షుడు రామాంజనేయులు, స్థానిక నాయకులు బోయ రవి, ఎర్రిస్వామి, గోపాల్, రైతు సంఘం అధ్యక్షులు కోనాపురం నాగిరెడ్డి, బేలోడు ఉమేష్ రెడ్డి, బీటీపీ నారాయణరెడ్డి, గుమ్మఘట్ట రాజు పాల్గొన్నారు.

» కణేకల్లు మండలంలోని గరుడచేడు గ్రామంలో సోమవారం 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, మండల అగ్రిబోర్డు చైర్మన్ ఆలేరి లక్ష్మీకాంతరెడ్డి, సర్పంచు వంద్రప్ప, ఎంపీటీసీ వన్నూరుస్వామి, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు పాల్గొన్నారు.

క్లుప్తంగా

మహారుద్రాభిషేక పూజలు


పూజలందుకుంటున్న మల్లీశ్వరస్వామి

ఉరవకొండ: పట్టణంలోని మల్లీశ్వర స్వామి మూలవిరాట్‌కు మహా రుద్రాభిషేక పూజలు సోమవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామి ఉత్సవ మూర్తులకు పల్లకీ ఉత్సవం చేపట్టారు. అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

పంచదారతో అభిషేకం


అలంకరణలో జంబుకేశ్వరస్వామి

రాయదుర్గంటౌన్: పట్టణంలోని కోటలో స్వయంభు జంబుకేశ్వరస్వామికి సోమవారం 145 కిలోల పంచదారతో అభిషేకించారు.భక్తులు హాజరై మొక్కులు తీర్చుకున్నారు.

సేవాభావం అలవర్చుకోవాలి

కళ్యాణదుర్గం: విద్యార్థులు సేవాభావాన్ని అలవర్చుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జయరామిరెడ్డి సూచించారు. కళాశాలలో సోమవారం ఇటీవల పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురంలో జరిగిన జాతీయ సమైక్యత శిబిరంలో ప్రతిభ కనబర్చిన విద్యార్థి బాలకుమార్ అభినందన కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ జాతీయ సమైక్యత కార్యక్రమాల్లో ప్రతిభను చాటి కళాశాలతో పాటు తల్లిదండ్రులకు గుర్తింపు తెచ్చాడన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పీఎల్ కాంతారావు, సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ పురస్కారానికి ఎంపిక



ఈ.రాఘవేంద్ర

రాయదుర్గంటౌన్: నెలపాడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక నిర్వహించే కందికొండ రామస్వామి స్మారక జాతీయ స్థాయి పురస్కారం–2023కు రాయదుర్గంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న తెలుగు ఉపాధ్యాయుడు, కవి ఈ. రాఘవేంద్ర ఎంపికయ్యారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్రం నాగర్‌కర్నూల్‌కు చెందిన నెలపాడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వనపట్ల సుబ్బయ్య, వహీద్‌ఖాన్ సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఏప్రిల్ 16న నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జరిగే సభలో పురస్కారం ప్రదానం చేస్తామన్నారు. ఈ.రాఘవేంద్ర రచించిన 'కల్లంచుల బువ్వ' దీర్ఘ కవిత పురస్కారానికి ఎంపికైందన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

కంబదూరు: మండలంలోని తిమ్మాపురంలో సోమవారం నిర్వహించిన ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. స్థానిక ప్రభుత్వ పాఠశాలలో కిమ్స్ సవీరా ఆస్పత్రి వైద్యులు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి వివిధ గ్రామాల నుంచి 120 మంది వరకు రోగులు వచ్చి గుండె పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు సర్పంచ్ సంధ్య, హరినాథ్, ఎంపీటీసీ నాగరత్నమ్మ, లోకనాథ్, ధనరాజ్, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ వడ్డే చంద్ర, సవీరా ఆస్పత్రి ప్రతినిధి రఘు తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతోనూ పరీక్షలు


విద్యార్థులు లోకేష్, జశ్వంత్

శెట్టూరు: అనారోగ్యంతో ఉన్నా ఇద్దరు విద్యార్థులు పదోతరగతి పరీక్షలు రాశారు. మండల కేంద్రంలోని ఏపీ మోడల్ స్కూల్‌లో చదువుతూ ప్రభుత్వ హాస్టల్‌లో ఉన్న విద్యార్థులు లోకేష్, జశ్వంత్‌కు వారం రోజుల నుంచి తట్టు(అమ్మవారు) తీవ్ర స్థాయిలో ఉంది. ఒళ్లంతా పెద్ద దుద్దర్లతోపాటు జ్వరంతో ఉన్న ఆ విద్యార్థులు ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రంలో పరీక్షలు రాస్తున్నారు. ఎంఈఓ శ్రీధర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యుడు వేణు కార్తీకేయ విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అలాగే జిల్లా విద్యాధికారిని సంప్రదించి ప్రత్యేక పరీక్ష గది, ప్రత్యేక ఇన్విజిలేటర్ సాయంతో వారితో పరీక్షలు రాయిస్తున్నారు.

కలెక్టర్‌ను కలసిన ప్రభుత్వ విప్ దంపతులు


నూతన కలెక్టర్ గౌతమికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న విప్ కాపు దంపతులు

రాయదుర్గం: కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన పి.గౌతమిని రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, ఆయన సతీమణి జిల్లా రెడ్‌క్రాస్ సంస్థ చైర్‌పర్సన్ కాపు భారతి సోమవారం అనంతపురంలోని క్యాంపు కార్యాలయంలో కలసి శుభాకాంక్షలు తెలిపారు. కర్ణాటక సరిహద్దునున్న రాయదుర్గంపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధిలో కీలక భూమిక పోషించాలని కోరారు. రెడ్‌క్రాస్ తరఫున చేపట్టిన ప్రగతి అభివృద్ధి, శాశ్వత సభ్యత్వాలు, సేవా కార్యక్రమాల గురించి కలెక్టర్‌కు వివరించారు అలాగే విజయనగరం జిల్లాకు బదిలీ అయిన కలెక్టర్ నాగలక్ష్మి సెల్వరాజ్‌ను కలసి వీడ్కోలు పలికారు. విప్ దంపతుల వెంట వైఎస్సార్‌సీపీ నాయకుడు కుళ్లాయిరెడ్డి ఉన్నారు.

భూసర్వే త్వరితగతిన పూర్తి చేయండి

కుందుర్పి: మండలంలోని 10 రెవెన్యూ గ్రామాల్లో భూసర్వే త్వరితగతిన పూర్తి చేయాలని తహసీల్దార్ విజయకుమారి సూచించారు. సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో సిబ్బందికి భూ సర్వే, ప్రభుత్వ భూముల గుర్తింపు, మ్యుటేషన్ దరఖాస్తుల పరిష్కారం తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. భూ సర్వేలో వీఆర్‌ఓలు, సర్వేయర్లు పూర్తి పారదర్శకత పాటించి, భవిష్యత్ రైతులకు ఎలాంటి భూసమస్యలు లేకుండా రికార్డులు వెబ్‌ల్యాండ్‌లో నమోదు చేయాలన్నారు. మ్యుటేషన్ దరఖాస్తులకు సంబంధించి వెబ్‌ల్యాండ్‌లో రికార్డులు నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో డీటీ తిప్పేస్వామి, ఆర్ఐ కుళ్లాయప్ప, వీఆర్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు ఇఫ్తార్ విందు

రాయదుర్గంటౌన్: పట్టణంలోని చికెన్ సెంటర్ నిర్వాహకులు(ముస్లింలు) ఆధ్వర్యంలో సోమవారం రాత్రి ఇఫ్తార్ విందు ఏర్పాటుచేశారు. దాదాపు 25 షాపుల యజమానులు వెయ్యి మందికి ఇఫ్తార్ విందు ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వలిబాషా, కౌన్సిలర్ ఫకృద్దీన్, మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యమే లక్ష్యం


రాయదుర్గం: ఆస్పత్రిని పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి

రాయదుర్గం: పేదలందరికీ ఉచితంగా కార్పొరేట్ స్థాయి వైద్యం అందాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. పట్టణంలోని స్థానిక ఏరియా ఆస్పత్రి వద్ద రూ.17 కోట్ల వ్యయంతో అత్యాధునిక సౌకర్యాలతో రూపుదిద్దుకుంటున్న నూతన భవనాలను సోమవారం విప్ కాపు పరిశీలించారు. గ్రౌండ్ ఫ్లోర్ నుంచి పై ఫ్లోర్ వరకూ ప్రతి గదిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనంతరం అధికారులు, కాంట్రాక్టర్లతో మాట్లాడారు. సకాలంలో పనులు పూర్తయ్యేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సీఎం వైఎస్ జగన్ ప్రత్యేక చొరవ కారణంగా 50 పడకలున్నా సీహెచ్‌సీని 100 పడకల ఏరియా ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేసుకోకున్నామన్నారు. రెఫర్ అన్నమాటే వినబడకుండా కార్పొరేట్‌ను తలదన్నేలా ఏరియా ఆస్పత్రిలో సౌకర్యాలు మెరుగుపరుస్తామన్నారు. ఇదే తమ ప్రభుత్వ లక్ష్యమని గుర్తుచేశారు. కార్యక్రమంలో క్లాస్–1 కాంట్రాక్టర్ కొత్తపల్లి సత్యనారాయణరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ శ్రీనివాస్‌యాదవ్, జెడ్పీటీసీ మహేష్, ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి బీటీపీ గోవిందు, పట్టణ కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యకు పరిష్కారం

గుమ్మఘట్ట: విద్యుత్ స్టేషన్ వల్ల రైతులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. మండలంలోని 75 వీరాపురం గ్రామంలో రూ.1.50కోట్లతో నిర్మిస్తున్న 33–11 కేవి సబ్‌స్టేషన్ నిర్మాణపు పనులకు ఆపరేషన్ డీఈఈ శ్రీనివాసనాయుడు, కన్‌స్ట్రక్షన్ డీఈ మహేష్‌కుమార్‌తో కలసి విప్ సోమవారం శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యుత్ సబ్‌స్టేషన్ పూర్తయితే మూడు ఫీడర్ల ద్వారా 10 గ్రామాల రైతులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. లో ఓల్టేజ్ సమస్యకు పరిష్కారం లభిస్తుందన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటించి వేగవంతంగా పనులను పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. సబ్‌స్టేషన్ నిర్మాణానికి మాజీ ఎంపీపీ పాలయ్య భూమిని దానం చేయడంతో.. ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే త్వరలో కలుగోడు,తాళ్లకెర,జుంజురాంపల్లి గ్రామాల్లో మూడు విద్యుత్ స్టేషన్‌ల నిర్మాణపు పనులను ప్రారంభిస్తామన్నారు. ఎంపీపీ భవాని,జెడ్పీటీసీ పీఎస్ మహేష్, మండల కన్వీనర్ మంజునాథ, జిల్లా గ్రీవెన్ సెల్ అధ్యక్షుడు గౌని కాంతారెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బీటీపీ గోవిందు, రైతు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు నాగిరెడ్డి, వైస్ ఎంపీపీ రామకృష్ణారెడ్డి, సచివాలయాల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, సర్పంచులు కోట్ల ఉమేష్, రాజేష్, నాయకులు కొత్తపల్లి సత్యనారాయణరెడ్డి, గోనబావి ప్రతాప్‌రెడ్డి, రవి,భంభంస్వామి, నారాయణరెడ్డి, ఎర్రిస్వామి, గోవిందరెడ్డి, గోపాల్,రుద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కూడేరు తహసీల్దార్‌గా సక్సేనా



కూడేరు: దాదాపు 10 నెలలుగా రెగ్యులర్ తహసీల్దార్ లేక మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని సాక్షి దినపత్రికలో 'ఇన్‌చార్జ్‌లతో ఇక్కట్లు', 'సంతకాల కోసం అవస్థలు' అనే శీర్షికలతో కథనాలు ప్రచురితమయ్యాయి. ఇందుకు ఉన్నతాధికారులు స్పందించి తహసీల్దార్‌గా సక్సేనాని నియమించారు. సోమవారం ఆమె బాధ్యతలు స్వీకరించారు. ఈమె బుక్కరాయసముద్రం సీఎస్‌డీటీగా పనిచేస్తూ అడహక్ పదోన్నతిపై ఇక్కడికి వచ్చారు. అదే విధంగా డిప్యూటీ తహసీల్దార్‌గా విశ్వనాథ్ బాధ్యతలు చేపట్టారు. ఈయన గుంతకల్లు ఆర్డీఓ కార్యాలయం నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ డిప్యూటీ తహసీల్దార్‌గా పని చేస్తున్న మధుసూదన్ బదిలీపై గుంతకల్లుకు వెళ్లారు. పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు తహసీల్దార్‌ను మర్యాద పూర్వకంగా కలిసి బోకేలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

హోమియో మందులతో ఆరోగ్యం

కుందుర్పి: హోమియోపతి మందుల వాడకంతోనే సంపూర్ణ ఆరోగ్యమని స్థానిక పీహెచ్‌సీ డాక్టర్లు అనూష, శంకర్‌నారాయణ, చాంద్‌బేగం సూచించారు.సోమవారం అంతర్జాతీయ హోమియోపతి దినోత్సవాన్ని పురస్కరించుకుని హోమియోపతి మందుల వాడకం తదితర అంశాలపై స్థానిక వైద్యసిబ్బంది, ఆశావర్కర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వడదెబ్బకు గురికాకుండా ఉండేందుకు పలువురికి హోమియోపతి మందులను పంపిణీ చేశారు. హోమియోపతి మందులు వాడితే ఎలాంటి సైడ్‌ఎఫెక్ట్ ఉండవని, ప్రతి రోగీ హోమియో మందులు వాడొచ్చన్నారు.

విరబూసిన బ్రహ్మకమలాలు


రాకెట్ల అశోక్, గంగాధర్ ఇంట్లో విరబూసిన బ్రహ్మకమలాలు

ఉరవకొండ/ రూరల్: మండలంలోని రాకెట్ల గ్రామంలో పెన్నహోబిలం ఆలయ కమిటీ మాజీ చైర్మన్ ముత్తులూరి అశోక్ ఇంట్లో సోమవారం తెల్లవారుజామున ఆరు బ్రహ్మకమలాలు విరబూశాయి. అలాగే పట్టణంలోని అంబేద్కర్‌నగర్‌లో నివాసముంటున్న గంగాధర్ ఇంట్లో బ్రహ్మకమలం విరబూసింది. కుటుంబ సభ్యులు బ్రహ్మకమలాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నేడు కువ్వాడమ్మ జాతర

బ్రహ్మసముద్రం: మండలంలోని పిల్లలపల్లిలో మంగళవారం కువ్వాడమ్మ జాతర నిర్వహించనున్నట్లు గ్రామస్తులు సోమవారం తెలిపారు. ఉదయం నుంచి అమ్మవారి ఆలయంలో అభిషేక పూజలు నిర్వహించిన అనంతరం అమ్మవారి గ్రామోత్సవం, బోనాల ఊరేగింపు , పోతురాజుల గావు మహోత్సవం ఉంటుందన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

కళ్యాణదుర్గం: పంచాయతీ ప్రజల దాహార్తిని తీర్చేందుకు సర్పంచు నాగమణి ఆధ్వర్యంలో సోమవారం కొత్తూరులో చలివేంద్రం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు బాబు, పంచాయతీ కార్యదర్శి లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

గంగపుత్రుల ఆధ్వర్యంలో..

వజ్రకరూరు: మండల కేంద్రంలో జనార్దన వేంకటేశ్వరస్వామి రథోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం గంగపుత్రుల ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు.

చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ

రాయదుర్గంటౌన్: పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద సూర్య సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంలో సోమవారం మజ్జిగ పంపిణీ చేశారు. సూర్య సేవా సమితి ప్రతినిధులు గౌని లక్ష్మిరెడ్డి, తాయి శేఖర్, షబ్బీర్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కాలవా.. చిల్లర రాజకీయాలు మానుకో


మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

బొమ్మనహాళ్: మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు చిల్లర రాజకీయాలు మానుకోవాలని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఈశ్వరరెడ్డి, సీనియర్ నేత చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ చిక్కణ్ణ ధ్వజమెత్తారు. సోమవారం మండలంలోని ఉద్దేహాళ్ గ్రామంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ నేమకల్లు ఎంపీటీసీ చిక్కణ్ణ ఆదివారం వ్యక్తిగత పనిమీద అనంతపురానికి వెళ్తుండగా.. మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు అనుచరులు, టీడీపీ నాయకులు మాయమాటలు చెప్పి లోకేష్ పాదయాత్రకు తీసుకెళ్లి టీడీపీ కండువా వేసి వైఎస్సార్‌సీపీ అవినీతి పాలన నచ్చలేక టీడీపీలోకి వచ్చారని దుష్ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు. నీకు చేతనైతే ప్రజలకు మంచి చేసి ఎన్నికల్లో మీ పార్టీ నాయకులను గెలిపించుకో అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రజల సంక్షేమాన్ని విస్మరించి ప్రజధనాన్ని కొల్లగొట్టిన నీకు సీఎం జగన్‌మోహన్ రెడ్డి , ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి పేర్లు ప్రస్తావించే అర్హత లేదని.. నోరు అదుపులో పెట్టుకోవాలని కాలవను హెచ్చరించారు. టీడీపీ హయాంలో ఇసుక దందా, కంకర మిషన్ల యజమానులతో వసూళ్లు, నీ అవినీతిని చూడలేకే నియోజకవర్గ ప్రజలు నిన్ను చిత్తుగా ఓడించిన విషయం మర్చిపోయావా అని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు పరమేశ్వర, యోగేశ్వరరెడ్డి, వీరన్నగౌడ్, కృష్ణ, ఎంపీటీసీ చిక్కణ్ణ, వైఎస్సార్‌సీపీ నాయకులు వన్నూరుస్వామి, శాంతయ్య, వన్నూరప్ప, రామాంజినేయులు, తిప్పేస్వామి, దేవన్న, గాదిలింగ, అంజినేయ తదితరులు పాల్గొన్నారు.

అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు

బొమ్మనహాళ్: గ్రామాల్లో అల్లర్లు సృష్టించి గొడవలకు పాల్పడితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని కళ్యాణదుర్గం డీఎస్పీ శ్రీనివాసులు హెచ్చరించారు. సోమవారం మండలంలోని కొలగానహళ్లిలో రాయదుర్గం సీఐ యుగంధర్, ఎస్ఐ శివతో కలిసి డీఎస్పీ పర్యటించారు. డీఎస్పీ మాట్లాడుతూ గ్రామంలో శ్రీకాంత్ అనే యువకుడి హత్య కేసులో ఇరువర్గాల కదలికలపై నిఘా ఉంచామన్నారు. కొలగానహళ్లిలో ఐదుగురు రౌడీ షీటర్లపై నిఘా పెంచామన్నారు.

నేడు జ్యోతిరావు పూలే జయంతి

రాయదుర్గంటౌన్: పురపాలక సంఘం కార్యాలయంలో మంగళవారం ఉదయం 11 గంటలకు సంఘసంస్కర్త, సామాజిక తత్వవేత్త, జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమానికి ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, కౌన్సిల్ సభ్యులు హాజరవుతారన్నారు.

'ఫ్యామిలీ డాక్టర్'తో ఇంటి వద్దకే వైద్య సేవలు

బెళుగుప్ప: ఇంటివద్దకే వైద్య సేవలు అందించేలా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 'ఫ్యామిలీ డాక్టర్' తీసుకువచ్చారని ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్దన్న అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో వైద్య సిబ్బందితో కలసి నిర్వహించిన సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ మండల కేంద్రంలో రూ.1.2 కోట్లతో నూతన పీహెచ్‌సీ ఏర్పాటు చేశారని, త్వరలోనే మరో రూ.50 లక్షల నిధులతో పబ్లిక్ మానిటరింగ్ బ్లాక్ యూనిట్ పనులు ప్రారంభిస్తామన్నారు. మండలంలో రెండు పీహెచ్‌సీలతో పాటుగా 10 వైఎస్సార్ క్లినిక్‌లు ఏర్పాటవుతాయన్నాయన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారులు కార్తీక్ రెడ్డి, ప్రియాంక, హెల్త్ సూపర్‌వైజర్ వసంతమ్మ, ఎంపీహెచ్ఈఓ విజయ్‌కుమార్, అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

బెళుగుప్ప: మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల విద్యాలయంలో 6,7,9,11 తరగతుల్లో మిగిలి ఉన్న సీట్లకు ఈనెల 20లోగా ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలని ఎస్ఓ మంజుల సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వివరాలకు 8309483678, 9866005578 నంబర్లకు ఫోన్ చేయాలన్నారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

బెళుగుప్ప: మండలంలోని కాలువపల్లి సమీపంలోని పెన్నానది పరివాహక ప్రాంతం నుంచి సోమవారం అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను సీజ్ చేసామని ఎస్ఐ రామకృష్ణయ్య తెలిపారు. అలాగే డ్రైవర్‌ను అరెస్టు చేసి, కేసు నమోదు చేశామన్నారు. నదీ పరివాహక ప్రాంతాల నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

వేదావతి నదిలో గంగపూజ

రాయదుర్గం రూరల్: మండలంలోని కెంచానపల్లిలో మంగళవారం నిర్వహించే మారెమ్మదేవత ఊరుదేవర ఉత్సవాల సందర్భంగా సోమవారం ఉదయం వేదావతి నదిలో గంగపూజ నిర్వహించారు. పోలరమ్మ, మారెమ్మ దేవతల విగ్రహాలను వేదావతి నదికి తీసుకెళ్లి పూజలు చేపట్టారు. అనంతరం గ్రామంలోని వీధుల్లో అమ్మవార్లను ఊరేగించి, ఆలయంలో కొలువుదీర్చారు.